


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

మహబూబ్‌నగర్ నాగర్‌కర్నూల్ జోగులాంబగద్వాల్ నారాయణపేట వనపర్తి

సోమవారం 21 జులై 2025 పేజీలు 8


# అట్టహాసంగా ఇందిరా మహిళా శక్తి సంబరాలు

▸▸ మహిళల ఆత్మవిశ్వాసమే సమాజం పురోగతికి మూలం, ▸▸ మహిళల ఆర్థిక అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం బలమైన పునాది ▸▸ ఎంఎల్‌ఏ డాక్టర్ కూచుకుళ్లరాజేష్ రెడ్డి

**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలో నాగర్ కర్నూల్ నియోజకవర్గ స్థాయి ఇందిరా మహిళా శక్తి సంబురాలు అత్యంత ఘనంగా అట్టహాసంగా నిర్వహించారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని తీగల వెంకట స్వామి కళ్యాణ మండపంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి సంబరాలకు ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, జిల్లా అదనపు కలెక్టర్ పి అమరేందర్ తో కలిసి ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో పాల్గొన్నారు. ఎమ్మెల్యేలను ఇందిరా మహిళా శక్తి సంబరాలకు మహిళలు బోనాలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి మాట్లాడుతూ మహిళల ఆత్మవిశ్వాసమే సమాజం పురోగతికి మూలము అని, అందుకు అనుగుణంగానే మహిళాలు ఆర్థిక అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం బలమైన పునాది వేస్తుందని నాగర్ కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ రాజేష్ రెడ్డి అన్నారు. మహిళలందరూ కోటీశ్వరులుగా మారడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు. ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వంలో మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని, అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని ఎమ్మెల్యే అన్నారు. మహిళల అభ్యున్నతి, ఆత్మవిశ్వాసమే తెలంగాణ రాష్ట్రానికి బలమైన పునాదిగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భావిస్తున్నారని తెలిపారు. మహిళలకు నేడు అన్ని రంగాల్లోనూ ప్రోత్సాహాన్ని, అవకాశాలను కల్పిస్తుందని ప్రభుత్వం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన మహిళా సంక్షేమ పథకాల వివరాలు ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలియజేశారు. స్వయం ఉపాధికి తగిన ప్రోత్సాహం, స్వయం సహాయక సంఘాల పెంపుదల, విద్య, ఆరోగ్యం వంటి అంశాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్నారని ఆయన స్పష్టం చేశారు. అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ 1992 సంవత్సరంలో అప్పటి ప్రధానమంత్రి పీవీ నరసింహారావు మహిళల ఆర్థిక అభ్యున్నతి కోసం డ్వాక్రా పథకాన్ని ప్రారంభించారని తెలిపారు.



1996లో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెలుగు పథకంగా నామకరణం చేసి దాన్ని కొనసాగించాలని, 2004 నుండి 2014 వరకు ఐకేపీగా నామకరణం చేసి మహిళల అభ్యున్నతికి స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి కృషి చేశారని ఎమ్మెల్యే వంశీకృష్ణ కొనియాడారు. 2014 నుండి 2023 వరకు గత ప్రభుత్వం హయాంలో మహిళల సంక్షేమం పూర్తిగా నిర్వీర్యం చేశారని ఆయన చెప్పారు. ఇప్పుడు ఇందిరమ్మ ప్రభుత్వం నల్లమల్ల ముద్దుబిడ్డ రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం మహిళల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని అందులో భాగంగానే ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం, 500 రూపాయలకు వంట గ్యాస్, గృహ అవసరాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్తును, మహిళల పేర్లు పైన ఇందిరమ్మ ఇండ్లను అందిస్తుందని చెప్పారు. నాగర్ కర్నూల్ నియోజకవర్గ పరిధిలోని 254 స్వయం సహాయక మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీ ద్వారా 14.22 కోట్ల రూపాయల చెక్కును,2568 మంది స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యులకు 3.03 కోట్ల రూపాయల చెక్కును, ఐదుగురు సభ్యులకు 50 లక్షల రూపాయల ప్రమాద బీమా చెక్కును, 28 మంది సభ్యుల 17.40 లక్షల రూపాయల లోన్ బీమా చెక్కులను ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, అదనపు కలెక్టర్ అమరేందర్, పిడి డిఆర్డిఏ చిన్న ఓబులేష్ స్వయం సహాయక సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి అమరేందర్, పిడి డిఆర్డిఏ చిన్న ఓబులేసు, ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాగర్ కర్నూల్ నియోజకవర్గ పరిధిలోని మహిళ స్వయం సహాయక సంఘాల సభ్యులు, మహిళలు అత్యంత సంఖ్యలో పాల్గొన్నారు.






## ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు కొనసాగుతున్న వరద ప్రవాహం

## 19 ప్రాజెక్టు గేట్లు ఎక్కి దిగువకు నీటి విడుదల

- ఆల్మట్టి నారాయణపూర్ ప్రాజెక్టుల నుంచి ఒక లక్ష 15 వేల క్యూసెక్కుల నీరు ప్రాజెక్టులోకి వచ్చి చేరుతుంది



**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టులోకి భారీగా వరద ప్రవాహం వచ్చి చేరుతుంది ఆల్మట్టి నారాయణపూర్ ప్రాజెక్టుల నుంచి భారీగా వరద ప్రవాహం కొనసాగుతుంది అంతే మొత్తంలో కూడా దిగువన ఉన్న శ్రీశైలం ప్రాజెక్టుకు నీటి విడుదల చేస్తున్నట్టు అధికారులు తెలిపారు ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 9,657 టీఎంసీలు కాగా ప్రస్తుత నీటి మట్టం 7,389 టీఎంసీలుగా ఉన్నది. స్పిల్ వే గేట్ల ద్వారా 19గేట్లు ఎత్తి74,081 క్యూసెక్కుల నీటిని దిగువన ఉన్న శ్రీశైలం ప్రాజెక్టుకు విడుదల చేస్తున్నారు. అలాగే విద్యుత్ ఉత్పత్తి కోసం 29,464 క్యూసెక్కుల నీటిని ఆవిరి రూపంలో 66 క్యూసెక్కుల నీరు నెట్టెంపాడు లిఫ్ట్ ద్వారా 750 క్యూసెక్కుల నీటిని కోయిల్ సాగర్ లిఫ్ట్ ద్వారా 315 క్యూసెక్కుల నీటిని ఎడమ కాలువ ద్వారా 1030 కుడి కాలువ ద్వారా 600 క్యూసెక్కుల నీటిని ఆర్డీఎస్ లింకు కెనాల్ ద్వారా 150 క్యూసెక్కుల నీటిని సమాంతర కాలువ ద్వారా 700 క్యూసెక్కుల నీటిని బీమా లిఫ్టు 2 ద్వారా 750 క్యూసెక్కుల నీటిని మొత్తం 1,07,006క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నట్టు ప్రాజెక్టు అధికారులు తెలిపారు.

# గ్రామీణ ఓటర్లు చూపు బీజేపీ వైపు

- స్థానిక ఎన్నికలకు కార్యకర్తలుసిద్ధంగా ఉండండి
- జోగులాంబ గద్వాల జిల్లా స్థానిక ఎన్నికల కన్వీనర్ ఎస్.రామచంద్రా రెడ్డి



**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** అయిజ మండల పరిధిలోని పులికల్ గ్రామంలో బిజెపి మండల అధ్యక్షుడు గోపాలకృష్ణ ఆధ్వర్యంలో మండలం ఎన్నికల కార్యాశాల జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా స్థానిక ఎన్నికల కన్వీనర్ రామచంద్రారెడ్డి మాట్లాడుతూ బీజేపీ జాతీయ ఉప అధ్యక్షురాలు, పాలమూరు ఎంపీ డీకే అరుణమ్మ సహకారంతో జిల్లా మెజారిటీ ఎంపీటీసీ, జడ్పీటీసీ, సర్పంచ్ స్థానాలు గెలుపు తథ్యం అని అదేవిదంగా గ్రామాలలో ప్రతి బడ్జెట్ నేరుగా గ్రామపంచాయతీలకు కేంద్ర ప్రభుత్వ నిధులే అందులో భాగంగా కరోనా నుంచి ఉచిత బియ్యం నిరంతరంగా పంపిణీ చేస్తున్నది , రైతు వేదికలు ,పల్లె ప్రకృతివనం, వైకుంఠదామలు, టాయిలెట్స్, ఎరువు సబ్సిడీ, పీఎం విశ్వకర్మ, ముద్రలోన్స్, సిసి రోడ్లు వీధి బలుపులు అంగన్వాడీ సెంటర్లలో చిన్నారులకు గర్భిణీలకు పౌష్టికాహారం కేంద్ర ప్రభుత్వమే అదేవిధంగా దేశ రక్షణలో కూడా మన దేశం చాలా సురక్షితంగా ఉన్నది మొన్న జరిగిన పహల్గాం దాడిలో కూడా చర్యకు ప్రతి చర్య పాకిస్తాన్లో వారి ప్రాంతాలలో నడిబొడ్డున బాంబులు పేల్చి వాళ్ళ స్థావరాలను మట్టి పెట్టిన ఘనత మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి దక్కుతుందని తెలిపారు అదే విధంగా ఆర్థికంగా దినదినాభివృద్ధి జరుగుతూ అభివృద్ధి చెందిన దేశాలకు దీటుగా 4 వ స్థానం నుండి నాలుగో స్థానానికి ఆర్థికంగా చాలా స్ట్రాంగ్ గా రోజు రోజుకి అభివృద్ధి చెందుతున్నది మన భారతదేశం అది కేవలం దేశాన్ని పాలిస్తున్న భారతీయ జనతా పార్టీకే ఈ అవకాశం దక్కుతున్నది తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వం పదేళ్లు పాలించి అదిగో ఇదిగో అని ఏదో మాయ మాటలు చెప్పి తన పది సంవత్సరాల కాలాన్ని పూర్తి చేసుకున్నది తప్ప రాష్ట్ర ప్రజలకు ఎలాంటి సంక్షేమ పథకాలు అందించలేదు. కాబట్టి ఇప్పుడు కేవలం బీజేపీ పార్టీ మాత్రమే దేశం, రాష్ట్ర మరియు స్థానిక గ్రామాలలో ప్రతి ఆర్థిక సంక్షేమ పథకం కేంద్ర ప్రభుత్వానిదే కాబట్టి రాష్ట్ర ప్రజలందరూ కూడా రేపు రాబోయే స్థానిక ఎంపిటిసి జడ్పిటిసి సర్పంచు వార్డ్ మెంబర్లను మీరు మన భారతీయ జనతా పార్టీ అభ్యర్థులను గెలిపించి మన గ్రామాలను చాలా సుభిక్షంగా దినదినాభివృద్ధి పరంగా మన గ్రామాలను అభివృద్ధి వైపు నడిపించుకుందామని సమావేశం సందర్భంగా ప్రజలకు తెలియజేయడం జరిగినది ఈ కార్యక్రమంలో ఎన్నికల మండల ఇన్చార్జి సంఘాల సంజీవరెడ్డి పట్టణ ఉపాధ్యక్షులు లక్ష్మణ్ గౌడ్ పులికల్ రాజశేఖర్ రాజపురం జనార్ధన్ బోయ ఉసేని హనుమంతు మరియు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

సూర్య
www.suryaa.com
సోమవారం
21 జులై 2025

## రంగస్వామి భౌతిక కాయనికి పూలమాల వేసి,నివాళు లర్పించిన గద్వాల నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు



**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** గద్వాల మండలం పరిధిలోని బసల్ చెరువు గ్రామానికి చెందిన రంగస్వామి రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. విషయం తెలుసుకొని వారి స్వగృహానికి వెళ్లి, ఆయన భౌతిక కాయానికి పూలమాల వేసి,నివాళులు అర్పించి,కుటుంబ సభ్యులను పరామర్శించి,తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. వీరి వెంట,మాజీ ఎంపిటిసి బీచుపల్లి, కృష్ణారెడ్డి, వెంకటేష్, శ్రీ రాములు,రవిముని మౌర్య, కామేష్ తదితరులు ఉన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికుడు మృతి ఆదుకోవాలని సిపిఎం డిమాండ్.



**పెద్దకొత్తపల్లి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రానికి చెందిన గ్రామపంచాయతీ కార్మికుడు ఎదురెపల్లి రవి అనారోగ్యంతో ఆదివారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు డి ఈశ్వర్ , మండల అధ్యక్షుడు దశరథంతో కలిసి మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామపంచాయతీ వర్కర్స్, కార్యదర్శి నాగ శేషు, సిపిఎం నాయకులతో కలిసి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 12 సంవత్సరాలుగా గ్రామపంచాయతీ వర్కర్ గా సేవలందించారని తెలిపారు. మృతుని కుటుంబాన్ని ప్రభుత్వం 10 లక్షల ఎక్స్గ్రేషియా చెల్లించి, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇవ్వాలన్నారు. మృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారని తెలిపారు. పంచాయతీ కార్యదర్శి నాగ శేషు తక్షణ సహాయం కింద పదివేల రూపాయలు కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు వెంకటస్వామి, రాజేందర్, రాముడు, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

## సాంఘిక సంక్షేమ బాలుర హాస్టల్లో బోజనం నాణ్యత పాటించాలి హాస్టల్ సమస్యలను పరిష్కరించాలి:



**నాగర్ కర్నూల్ మేజర్ న్యూస్:** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నాగర్ కర్నూల్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో ఆదివారం సాంఘిక సంక్షేమ ఎస్సీ .(సి) బాలుర వసతి గృహంలో ఏబీవీపీ నాయకులు మధ్యాహ్న భోజనాన్ని విద్యార్థులతో కలిసి తిన్నారు అలాగే విద్యార్థుల సమస్యలు తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ... విద్యార్థులకు మెనూ ప్రకారంగా నాణ్యతమైన భోజనం పెట్టాలని అన్నారు. అలాగే హాస్టల్లో ఉన్న సమస్యలు బాత్రూమ్స్ పరిశుభ్రతగా లేక, డోర్లు లేక, ఇబ్బందులు పడుతున్నారు. ఈ యొక్క విషయాన్ని సంబంధిత అధికారులు పరిశీలించి పరిశుభ్రత చేయించాలని కోరారు. విద్యార్థులకు ఎలాంటి సమస్యలున్న ఏబీవీపీ దృష్టికి తీసుకురావాలని అన్నారు. కార్యక్రమంలో సోషల్ మీడియా కన్వీనర్ ప్రసాద్, కళాశాల ప్రెసిడెంట్ శివ, బాబు, శ్రీకాంత్, మల్లేష్, ఏబీవీపీ నాయకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వాహనం ఢీ వ్యక్తి మృతి

## గుర్తుతెలియని వాహనం ఢీ కొట్టడంతో ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతిచెందాడు.



**కృష్ణ మేజర్ న్యూస్:** మక్తల్ నియోజకవర్గం కృష్ణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం మద్యరాత్రి 2 గంటల సమయంలో చోటు చేసుకుంది. ఎస్సై ఎస్ఎం. నవీద్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని గురుజాల గ్రామానికి చెందిన శంకర్ (30) కర్ణాటక లో నివాసం ఉంటూ ఊరిలోని తమ కుటుంబ సభ్యులను చూడటానికి మధ్య రాత్రి 2 గంటల సమయంలో టైరోడ్డ్ దగ్గర బస్సు దిగాడు. తన గ్రామానికి వెళ్లేందుకు వాహనాలు లేకపోవడంతో అక్కడి నుంచి కాలినడకన నడుచుకుంటూ వెళ్ళుతున్న సమయంలో జాతీయ రహదారి 150 హిందూపూర్ సమీపంలో గుర్తుతెలియని వాహనం ఢీకోనడంతో వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. రాత్రి సమయంలో కావడంతో మృతదేహాన్ని గమనించకుండా వాహనాలు వెళ్లాయి. దీంతో మృతదేహం గుర్తించలేని విధంగా నుజ్జునుజ్జయిందన్నారు. పెట్రోలింగ్ పోలీసులు ఘటన స్థలాన్ని చేరుకుని మృతదేహాన్ని మక్తల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతిని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## శ్రీ తిమ్మప్ప స్వామిని దర్శించుకున్న పటేల్ ప్రభాకర్ రెడ్డి



**మల్దకల్ మేజర్ న్యూస్ :** పేదల దేవుడు కోరిన కోరికలు తీర్చే ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పటేల్ ప్రభాకర్ రెడ్డి దర్శించుకుని ఆయన 53వ జన్మదిన సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఈవో సత్య చంద్రారెడ్డి, సింగల్ విండో చైర్మన్ తిమ్మారెడ్డి, పెద్దపల్లి సీతారాం రెడ్డి, రామచంద్రారెడ్డి, పెద్దపల్లి అజయ్, పటేల్ ప్రభాకర్ రెడ్డి కు ఘనంగా స్వాగతం పలికి దేవాలయంలో అర్చనలు నిర్వహించి అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు శేష వస్త్రం బహుకరించారు. వీరి వెంట మాజీ ఎంపిటిసి చంద్రశేఖర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి రాజు, వెంకటన్న, నారాయణ, మధు, నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

## మందకృష్ణ మాదిగను కలిసిన మండల మండల వాసులు



**మహమ్మదాబాద్ మేజర్ న్యూస్ :** వికలాంగులకు 6000 వేల రూపాయలువృద్ధులకు 4000 వేల రూపాయలు పెంచి నెల నెల చేయూత పెన్షన్ అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ మహబూబ్నగర్లోని క్రౌన్ గార్డెన్ లో నిర్వహించిన చేయూత పెన్షన్ సమావేశానికి విచ్చేసిన పద్మశ్రీ అవార్డు గ్రహీత ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మందకృష్ణ మాదిగ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సన్మానించిన మహమ్మదాబాద్ మండలవాసులు వి హెచ్ పి హెచ్ రాష్ట్ర నాయకులు దానకారి రవి, విశ్వహిందూ పరిషత్ మండలాధ్యక్షుడు నాగరి గారి వేణు గౌడ్,

## సంతలో ఉచిత భోజనం



**నవాబు పేట్ మేజర్ న్యూస్:** ఆదివారం మండల కేంద్రంలో జరిగే సంత(అంగడి)కి మండల పరిధిలోని చుట్టుముట్టు గ్రామాలు,తండాల నుండి వచ్చే ప్రజల కొరకు ఉచిత భోజనం జెకె ట్రస్ట్ చైర్మన్,మాజీ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు,మాజీ ఏఎంసీ చైర్మన్ నరసింహ చారి ఆధ్వర్యంలో46వ,వారం విజయవంతంగా ముగిసింది.

## బిఆర్ఎస్ పార్టీ స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలి.... మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి....



**నర్వ మేజర్ న్యూస్:** బిఆర్ఎస్ పార్టీ స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలని విస్తృత స్థాయి సమావేశంలో వివరిస్తూ, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేసిన విధానాలు ప్రజలకు వివరించేందుకు .నర్వలో ఆదివారం బిఆర్ఎస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ముఖ్యమంత్రి అన్ని అబద్దాలతో రాష్ట్రాన్ని నడుపుతున్నారని మాజీ ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ఫైరయ్యారు.ముఖ్యమంత్రి మనతోని ఎలక్షన్ కి వచ్చినప్పుడు ఒక మాట అన్నారని గుర్తు చేశారు. కృష్ణానది బ్రిడ్జి నేనే కట్టించినాని చెప్పాడని ఇది అబద్ధం కాదా అన్నారు. ఈరోజు మన మంత్రి మా చిట్టెం కుటుంబం నుంచి సర్పంచ్ నుంచి జడ్పీ చైర్మన్ దాక పదవులు పొంది మక్తల్ కు ఒక్క పనైనా చేశాడా. ఆయన కూడా అబద్ధాలే చెప్తున్నారని ఎద్దేవాచేశారు.మక్తల్ నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా ఆయన ఏమి చేయలేదన్నారు.రేషన్ కార్డు విషయంలో కృష్ణ మండలంలో 790 మంది రేషన్ కార్డులు అప్లయ్ చేసికుంటే కాంగ్రెస్ ఇచ్చింది ఎంత 210 మందికి ఎంత మందిని గొంతు కోశారో మీరే చెప్పాలన్నారు.బిఆర్ఎస్ 10 ఏళ్ళల్లో ఎన్ని రేషన్ కార్డులు ఇచ్చామో మీకు తెలుసా అన్నారు.ఎవ్వరు అబద్ధాలు చెబుతున్నారో ప్రజలు గమనిస్తున్నారని రామ్మోహన్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో చిట్టెం సూచరిత.పి నర్సింహు గౌడ్. మహేశ్వర్ రెడ్డి. శ్రీనివాస్ రెడ్డి. లక్ష్మణ్. జయరాంశెట్టి. దండు అయ్యన్న వివిధ గ్రామాల బిఆర్ఎస్ నాయకులు. కార్యకర్తలు పాల్గొన్నారు.

## వివోఏ నూతన కార్యవర్గం ఎన్నిక



**కృష్ణ మేజర్ న్యూస్ :** మండల వివోఏల నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. మండలంలోని క్షీరలింగేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో ఆదివారం వివోఏల ప్రత్యేక సమావేశం నిర్వహించి ఏకగ్రీవంగా నూతన కమిటీని ఎన్నుకున్నట్లు పేర్కొన్నారు. గౌరవ అధ్యక్షులుగా మహేందర్, అధ్యక్షురాలుగా లక్ష్మి బాయ్, ఉపాధ్యక్షులుగా శంకరమ్మ, ప్రధాన కార్యదర్శిగా శంకర్,సహయ కార్యదర్శిగా మహదేవ్, కోశాధికారిగా కృష్ణ,పలువురిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. అనంతరం నూతన అధ్యక్షురాలు లక్ష్మి బాయ్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్తున్నమన్నారు. గత 20 ఏండ్లుగా మహిళా సంఘాల బలోపేతానికి కృషి చేస్తూ చలిచాలని వేతనాలతో తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నమన్నారు. కాబట్టి ఎన్నికల్లో ఇచ్చిన హామీలు మేరకు ప్రభుత్వం వివోఎలకు ఉద్యోగ భద్రత కల్పించి, కనీస వేతనం రూ.18 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా తలకు మించిన ఆన్లైన్ పని భారాని తగ్గించి రూ.10 లక్షల ఇన్సూరెన్స్ వర్తింప చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివోఏలు కుమారి, పద్మమ్మ ,తాహిర్, లక్ష్మి ,లింగప్ప, క్షీరమ్మ,సాబమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూరులో జరిగే సిపిఐ మహాసభ విజయవంతం చేయాలి



**రేవల్లి మేజర్ న్యూస్ :** ఈ నెల 23,24న ఆత్మకూరులో జరిగే సిపిఐ జిల్లా మహాసభలు విజయవంతం చేయాలని ఆదివారం సిపిఐ జిల్లా కార్యదర్శి విజయ రాములు పేర్కొన్నారు. ఆదివారం నాగపూర్ గ్రామంలో జరిగిన కార్యక్రమం లో సిపిఐ పార్టీ మహాసభ కరపత్రాలు విడుదల చేస్తూ పాలమూరు జిల్లా వరప్రదాయాన్ని పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును గత పాలకులు నిర్లక్ష్యం చేశారన్నారు. నరేంద్ర మోడీ దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టి శ్రమజీవులైన పేద ప్రజల పొట్ట కొడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇల్లు అర్హులకే ఇవ్వాలన్నారు. జరగబోయే మహాసభల ర్యాలీలో గ్రామాల నుండి సిపిఐ పార్టీ నాయకులు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పట్టణ కార్యదర్శి రమేష్ ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మోష, ఉప ప్రధాన కార్యదర్శి గోపాలకృష్ణ, హరీష్, శేఖర్, అంజల్, నాగరాజు, చంద్రం తదితరులు ఉన్నారు.

## ఘనంగా మైసమ్మ బోనాల వేడుకలు...



**కోస్గి మేజర్ న్యూస్:** పట్టణంలోని హరిజన వీధిలో వెలసిన మైసమ్మ తల్లి బోనాల వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఆదివారం కోస్గి హరిజన వాడలో ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని మైసమ్మ తల్లిని పెద్ద ఎత్తున భక్తులు బోనాలతో అమ్మవారిని దర్శించుకున్నారు. ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కోస్గిమున్సిపల్ అధ్యక్షులు బెజ్జా రాములు, కోస్గి పట్టణ అధ్యక్షులు తుడుం శ్రీనివాస్,మున్సిపల్ మాజీ చైర్మన్ మేకల రాజేష్ ,మాజీ రాస్నం బాలరాజ్, కౌన్సిలర్లు మాస్టర్ శ్రీనివాస్, బాలేష్, ఆనంద్ రెడ్డి,తదితరులు మైసమ్మ తల్లి నీ దర్శించుకున్నారు ప్రజలని సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండేలా దీవించాలని అమ్మవారిని వేడుకున్నారు.

## విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలి

### పౌష్టికరమైన ఆహారం అందించాలి ఎంఈఓ రవీంద్రబాబు



**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఉప్పేర్ లోని ఎస్సీ హాస్టల్ ను సందర్శించి వంటగదిని మరియు విద్యార్థుల రూములను పరిశీలించడం జరిగింది. విద్యార్థులకు మెరుగైన విద్యతోపాటు మైన ఆహారం అందించాలని ఎంఈఓ తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలోని తరగతి గదులు డార్మెంటరీ గదులు కిచెన్ స్టోర్ రూమ్ మరుగుదొడ్లు స్నానపు గదులు పరిశీలించి అసహనం వ్యక్తం చేశారు.విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం తయారు చేసి పెట్టాలని, విద్యార్థులకు ఎటువంటి సమస్యలు లేకుండా చూడాలని వార్డెన్ కు సూచించడం జరిగింది. విద్యార్థులు పరిశుభ్రంగా ఉంటూ బాగా చదువుకోవాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కిచెన్ గార్డెన్ పెంచాలని సూచించడం జరిగింది. విద్యార్థులకు పెట్టె భోజనాన్ని రుచికరంగా చేయాలని వంట వారికి ఆదేశించడం జరిగింది. వంట సామాగ్రి అపరిశుభ్రంగా ఉన్నాయని ఇబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులు మరియు వార్డెన్ తో కలిసి మధ్యాహ్నం భోజనం చేయడం జరిగింది. విద్యార్థులతో మాట్లాడి మౌలిక సదుపాయాలు వసతుల వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ సుధీర్ గౌడ్ పాల్గొన్నారు.

## ఫార్మర్ రిజిస్ట్రేషన్ కు మరికొన్ని రోజులే...



కోడేరు, మేజర్ న్యూస్: ఫార్మర్ రిజిస్ట్రేషన్ ఈ నెల చివరి వరకు మరికొన్ని రోజులే మిగిలి ఉందని కోడేరు వ్యవసాయ విస్తరణ అధికారి మధుసూదన్ రెడ్డి అన్నారు. కోడేరు మండలంలోని ఆయా గ్రామాల రైతులు తమ గ్రామంలోని రైతు వేదికల దగ్గర వ్యవసాయ విస్తరణ అధికారులను కలిసి తమ ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని ఆయన రైతులను కోరారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పీఎం కిసాన్ యోజన పథకం ప్రతి రైతుకు అందాలంటే ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి అని ఆయన సూచించారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం అందించే ప్రతి పథకం నేరుగా అందాలంటే ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. కాబట్టి ప్రతి రైతు తమ ఆధార్ కార్డు తీసుకువెళ్లి గ్రామాల్లోని రైతు వేదికల దగ్గర వ్యవసాయ విస్తరణ అధికారులను కలిసి ఫార్మర్ రిజిస్ట్రేషన్ త్వరగా పూర్తి చేసుకోవాలన్నారు.

## శ్రీ సాయి సరస్వతి విద్యా మందిర్ నందు ఘనంగా"గోరింటాకు పండుగ" కార్యక్రము





**ధన్వాడ మేజర్ న్యూస్ :** ఇట్టి కార్యక్రమానికి ప్రధాన వక్తగా యాదగిరి వరలక్ష్మి మెడిటేషన్ ట్రైనర్ నారాయణపేట కార్యక్రమాన్ని ఉద్దేశించి గోరింటాకు ప్రాశస్త్యాన్ని విశిష్టతను తెలియజేస్తూ సనాతన ధర్మంలో విలువలను పద్ధతులను తిలక ధారణ ,విభూతి ధారణ ,కాటుక ,గోరింటాకు ఇత్యాది విషయాలను నేటి మహిళలకు కావలసిన ఆచారాలు పద్ధతులను వివరంగా తెలియజేశారు .అలాగే విద్యార్థి దశ నుండి మంచి పౌరులుగా నిర్మాణం కావాలని సూచించారు. నేటి విద్యార్థుల్లో వేషాభాష గురించి తెలియజేస్తూ ప్రతి తల్లి తండ్రి విద్యార్థుల పైన ప్రత్యేక శ్రద్ధ సాధించాలని ఉద్బోధించారు .గోరింటాకు ఈ ఆషాడ మాసంలో పెట్టుకోవడం వల్ల వాతావరణంలో మార్పు రావడం ముఖ్యంగా స్త్రీలలో వేడిని తగ్గించి రోగనిరోధక శక్తిగా పనిచేస్తుందని దీనివల్ల అనేక రకాల ఔషధీ గుణాలు ఉన్నాయని తెలియజేశారు .ఈ కార్యక్రమంలో నారాయణ రెడ్డి ఇంగ్లీష్ ఉపాధ్యాయులు ,పాఠశాల కరస్పాండెంట్ మరాటి నారాయణ, పాఠశాల హెడ్ మాస్టర్ అన్నపూర్ణ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందించిన అభిమన్యు రెడ్డి



**రాజాపూర్ మండలం మేజర్ న్యూస్ :** రాజాపూర్ మండలం కుచ్చర్కల్ గ్రామానికి చెందిన పానుగంటి వీర నర్సింహులు(70) అనారోగ్యంతో మరణించారు మృతికి సంతాపం తెలిపిన బిఆర్ఎస్ పార్టీ యువనేత చించోడు అభిమన్యు రెడ్డి అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు 5000/-రూపాయలు ఆర్థిక సహాయన్ని అభిమన్యు రెడ్డి యువసేన సభ్యుల ద్వారా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ గిరి, నర్సింహులు, చాకలి రాఘవేందర్, చిన్నయ్య, నర్సింలు, కుమార్, రజనీకాంత్, శివ, భీమ్రాజ్, అంజి, రాజేష్ గౌడ్ గ్రామస్తులు మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు



**కోడేరు, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని బావాయిపల్లి సమీపంలో ఆదివారం ఎస్సై జగదీశ్వర్ వాహనదారులకు డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఐదుగురుపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. ఎవరైనా వానదారులు మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని ఆయన అన్నారు.

# పీఎం జన్ ధాన్ ధాన్య జిల్లా రైతులకు ఓ వరం

**- జాతీయ విపత్తు కింద ఉమ్మడి జిల్లాకు 100 కోట్లు మంజూరు**
**- మోదీకీ ,ఎంపీ అరుణకు కృతజ్ఞతలు**
**- జిల్లా ఉపాధ్యక్షులు సోమ శేఖర్ గౌడ్,ఉమ్మడి మండల అధ్యక్షులు నల్లే నర్సప్ప ,మాజీ అధ్యక్షులు శ్రీనివాసులు**







**కృష్ణ మేజర్ న్యూస్ :** నరేంద్ర మోదీ ప్రభుత్వం రైతుల సంక్షేమమే ధ్యేయంగా వ్యవసాయాన్ని బలోపేతం చేసే దిశగా నూతన పథకం పీఎం జన్ ధాన్ ధాన్య ప్రవేశపెట్టడం రైతులకు ఓ వరం అని జిల్లా ఉపాధ్యక్షులు సోమ శేఖర్ గౌడ్, ఉమ్మడి మండల అధ్యక్షులు నల్లే నర్సప్ప ,మాజీ అధ్యక్షులు శ్రీనివాసులు అన్నారు. ఆదివారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ దేశంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన మోదీ సర్కార్ ప్రధాన ఆలోచనతో గ్రామీణ రైతు కుటుంబాల ఆదయ భద్రతను దృష్టిలో ఉంచుకొని ప్రవేశపెట్టిన అద్భుత పథకమే పీఎం జన్ ధాన్ ధాన్య అన్నారు. రైతులకు 50 శాతం సబ్సిడీతో ఎరువులు, వ్యవసాయ పని ముట్లు అందించడం జరుగుతుందన్నారు. కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా ప్రతి నాలుగు నెలలకు ఒకసారి రైతుల ఖాతాలో నగదు జమ చేస్తూన్న ఏకైక ప్రభుత్వం బిజెపి ప్రభుత్వం అన్నారు. రైతుల పక్షపాతిగా రైతులు ప్రకృతి వైపరీతం ద్వారా నష్టపోయిన వారికి ఇన్సూరెన్స్ కల్పించి దేశ వ్యవసాయ బలోపేతమే లక్ష్యంగా బిజెపి సర్కారు పనిచేయడం హర్షించదగ్గ విషయం అన్నారు. అదేవిధంగా ఈ పీఎం జన్ ధాన్ ధాన్య పథకం భారత దేశంలోని 100 జిల్లాలను ఎంపిక చేయగా అందులో తెలంగాణలో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఉండటం శుభ పరిణామం అన్నారు. దేశవ్యాప్తంగా 2021-22 లో నిర్వహించిన సర్వే ఆధారంగా వర్షపాతం అధికంగా ఉన్న జిల్లాలను ,దేశంలో 12 రాష్ట్రాలు అందులో వెనుకబడిన మహబూబ్నగర్, నారాయణ పేట, నాగర్ కర్నూల్ లను గుర్తించి కరువు నివారణ నిమిత్తం 15 వ ఆర్థిక సంఘం సూచన మేరకు జాతీయ విపత్తు నిర్వహణ ప్రత్యేక నిధుల ద్వారా 100 కోట్లు మంజూరు చేయడం పట్ల జిల్లా ఉపాధ్యక్షులు,మాజీ అధ్యక్షులు, ఉమ్మడి అధ్యక్షులు హర్షం వ్యక్తంచేశారు. నరేంద్ర మోదీ సర్కార్ కు,ఎంపీ అరుణమ్మకు బీజేపీ ఉమ్మడి మండల నాయకులు సంతోషం వ్యక్తం చేసి కృతజ్ఞతలు తెలిపారు. దేశ అభివృద్ధి కేవలం మోదీ ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు.

# పాలమూరు ఉమ్మడి జిల్లాకు కేంద్రం రూ.100 కోట్ల ప్యాకేజీ ప్రధానికి ఎంపి అరుణ కృతజ్ఞతలు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** పాలమూరు ఉమ్మడి జిల్లాలోని పాలమూరు, నారాయణపేట, నాగర్ కర్నూల్ జిల్లాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక సాయం కింద వంద కోట్లు నిధులు ప్రకటించింది. కేంద్రం సాయం ప్రకటించడం పట్ల పాలమూరు ఎంపీ డీకే అరుణమ్మ హర్షం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాని మోదీగారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఉమ్మ డి మహబూబ్ నగర్ జిల్లాకు కేంద్ర భారీ సాయం చేయడం సంతోషం అన్నారు.దేశంలో తీవ్ర వర్షాభావ పరుస్తులున్న ప్రాంతాలపై ఇటీవల కేంద్రం ప్రత్యేక సర్వే నిర్వహించిందని తెలిపారు.దేశ వ్యాప్తంగా 12, తెలంగాణలో 3 జిల్లా గుర్తిం చారని అన్నారు. రాష్ట్రంలోనే తీవ్ర వర్షాభావ పరిస్థితులున్న జిల్లాలుగా మహబూబ్ నగర్, నారాయణపేట, నగర్ కర్నూ ల్ జిల్లాల ను గుర్తిం చారని తెలిపారు. ఈ మూడు జిల్లా లకు కలిపి 15వ ఆర్థిక సం ఘం సూచనల మేరకు జాతీ య విపత్తు నిర్వహణ కింద రూ. 100 కోట్లు విడుదల చేస్తూ ఉత్తర్వులు కేంద్ర ప్రభు త్వం జారీ చేసిందని తెలి పారు.ఈ రూ.100 కోట్లతో ఈమూడు జిల్లాల్లో వ్యవసా యు ఉత్పత్తి, పర్యావరణ, మద్దతు, రైతుల ఆదాయ భద్రత కు వినియోగం చేస్తార ని తెలిపారు.ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా ప్రజలు, రైతు లందరి తరపున ఎంపి అరుణ కేంద్ర ప్రభు త్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# హెూటల్ సవేర ను ప్రారంభించిన ఎమ్మెల్యే



**మల్దకల్ మేజర్ న్యూస్:** గద్వాల నియోజకవర్గం మల్దకల్ మండలం కేంద్రంలో ఆదివారం హెూటల్ సవేర ను ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరయ్యారు. హెూటల్ సవేర ను ఎమ్మెల్యే రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించడం జరిగినది. హెూటల్ యజమాని ఎమ్మెల్యే కి శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో ఛైర్మన్ తిమ్మారెడ్డి, సీనియర్ నాయకులు రమేష్, మాజీ ఎంపీపీ విజయ్, మాజీ వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు మాజీ జిల్లా సర్పంచులు సంఘం అధ్యక్షుడు మాజీద్, మాజీ ఎంపీటీసీ నర్సింహులు, లక్ష్మన్న, నాయకులు అజయ్, కురుమన్న , నరేందర్, మధు నాయకి, జీవన్ రెడ్డి, పరుశురాముడు, తిమ్మరాజు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మాట మరిచిన నేతలు వెంటనే కేశంపేట పాత తండా కు కె ఏల్ ఐ కాలువ నీరు అందించండి, సేవాలాల్ సేన జిల్లా కన్వీనర్ తిరుపతి నాయక్



**రేవల్లీ మేజర్ న్యూస్ :** కేశంపేట్ పాత తాండ గ్రామపంచాయతీ, తలుపునూరు తాండ లలో ఉన్న సుమారు 700 ఎకరాల భూమికి సాగునీరు అందిస్తామని గత ప్రభుత్వం, టిఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి తలుపునూరు గ్రామ సమీపంలో ఉన్న డి8 కాలువ నుండి తలపునూరు తాండ వరకు మినీ కాలువ ఏర్పాటు చేసి సాగునీరు అందిస్తామని హామీ ఇచ్చారు, కానీ తెరాస ప్రభుత్వం 10 సంవత్సరాలు పరిపాలించరు గాని ఆయన అక్కడ కాలువను అంది అందించలేక పోయినాడు. ప్రస్తుత ఎమ్మెల్యే మేఘ రెడ్డి కూడా ఎన్నికల ప్రచారంలో తలపునూరుకు వచ్చినప్పుడు తాండవాసులకు, గ్రామ వాసులకు నేను గెలిచిన తర్వాత మూడు నెలలకే డి8 కాల్వ నుంచి మీ తాండకు మినీ కాలువ త్రవిస్తానని, తన సొంతం జెసిబి ఉందని ఆ కాలువను నేను మూడు నెలల్లో పూర్తి చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. కానీ రెండు సంవత్సరాలు పూర్తి కావస్తున్న ఇప్పటి వరకు కాలువ ని మేఘారెడ్డి కూడా మర్చిపోయరు. ఈ తాండలలో ఉన్నటువంటి రైతులు పంటలు వేసుకొనడానికి ఇబ్బందులు పడుతున్నారు. గత పాలకులు మర్చిపోయరు. ఇప్పుడు ఉన్నటువంటి ఎమ్మెల్యే మరిచిపోయారు. కనుక దీనిపై వెంటనే ఎమ్మెల్యే మేఘ రెడ్డి స్పందించాలని, జిల్లా కలెక్టర్, రేవల్లీ ఎమ్మార్వో, తదితర అధికారులు స్పందించి. తండా లకు కాలువ ఏర్పాటు చేసి సాగునీరు అందించాలని సేవాలాల్ సేన జిల్లా కన్వీనర్ తిరుపతి నాయక్ కోరారు.

సూర్య
www.suryaa.com
సోమవారం
21 జులై 2025

## తీన్మార్ మల్లన్నను మర్యాద పూర్వకంగా కలిసిన బీసీ కులాల ఐక్యవేదిక కన్వీన గౌనికాడి రాములు యాదవ్



**కొత్తకోట రూరల్ మేజర్ న్యూస్:** మేడిపల్లి లోని క్యూ న్యూస్ కార్యాలయంలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ను దేవరకద్ర నియోజకవర్గం బిసి కులాల ఐక్యవేదిక కన్వీనర్ గౌనికాడి రాములు యాదవ్ మార్యద పూర్వకంగా గత కొద్ది రోజుల క్రితం తీన్మార్ మల్లన్నఆఫీస్ పై దాడి జరపి ఫర్నిచర్ ధ్వంసం చేసి మల్లన్న పై హత్య యత్నం చేసిన వారిని కఠినంగా శిక్షించాలన్నారు. బీసీ కులాల ఐక్యత ను ఓర్వాలేకనే అగ్రకుల పార్టీల నాయకులు బీసీ నేతలను భయభ్రాంతులకు గురిచేస్తూ ఇలాంటి దాడులు చేస్తున్నారని దాడులకు బీసీలు భయపడే ప్రసక్తే లేదన్నారు. రాజకీయ శక్తిగా ఎదుగుతామన్నారు నూటికి తొంభై శాతం బీసీ ఓట్లతో గెలిచి బీసీ లను విడగొట్టాలని చూస్తున్నారని బీసీలపై దాడులు చేసిన ప్రోత్సహించిన వారికి తగిన గుణపాఠం చెప్తామన్నారు.

## త్రైత సిద్ధాంత భగవద్గీత కృష్ణాష్టమి ఊరేగింపు విశిష్టత పై ప్రచారం



**కొత్తకోట రూరల్ మేజర్ న్యూస్:** త్రైత సిద్ధాంత ఆదికర్త శ్రీ శ్రీ శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల వారి దివ్య ఆశీస్సులతో ఆదివారం రోజున త్రైతసిద్ధాంత ప్రబోధసేవాసమితి ఇందూజ్ఞానవేదిక కొత్తకోట-పెబ్బేరు కమిటీ" ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా, కొత్తకోట మండల కేంద్రం లోని రాఘవేంద్ర కాలనీ లో త్రైత సిద్ధాంత ఆధ్యాత్మిక గ్రంథముల ఇందూ ధర్మ ప్రచారము నిర్వహించడం జరిగినది. శ్రీకృష్ణ భగవానుడి కి మాత్రమే ఊరేగింపు చేయాలి. దేవుడే అవతరించి ఒక మనిషిగా జన్మిస్తే ఆయనను భగవంతుడు అని అంటాము... అలాంటి భగవంతుడే శ్రీకృష్ణుడు, ఆయనను మాత్రమే అందరూ దైవం గా గుర్తించాలి అని ఊరి లోని వారందరికీ ఎరుక పరచుటకు ఈ ఊరు ఎరిగింపు (ఊరేగింపు) కార్యక్రమం చేయడం జరుగుతుంది అని, పూర్వం శ్రీ కృష్ణాష్టమి 11 రోజుల పాటు చేసేవారు చివరిగా చవితి రోజున ఊరేగింపు చేసి ముగించేవారు. అని ప్రబోధ సేవా సమితి సభ్యులు తెలిపారు. శ్రీ కృష్ణ పరమాత్మ ఊరేగింపు చేసిన గ్రామంలో ప్రకృతి వైపరీత్యాలు, రోగ బాధలు ప్రజలకు ఉండవు అని పూర్వం పెద్దలనెడివారు. ఈ కార్యక్రమంలో త్రైతసిద్ధాంతం-ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన ఈవేదిక- కొత్తకోట కమిటీ, పెబ్బేరు కమిటీ అద్యక్షులు, సభ్యులు విజయ భాస్కర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, పురుషోత్తం, మాసన్న వేణుగోపాల్ , బాలకృష్ణ, శివ, తిరుమలేశు, భాస్కర్ రెడ్డి, ముజా ఫర్ ఖాన్, జాంగీర్, అనిత, శాంత, శైలజ, జ్యోతి, శంకరమ్మ , ప్రమీల, మంజుల పాల్గొన్నారు.

## నేడు మందకృష్ణ మాదిగ రాక

**- వికలాంగుల పెన్షన్ 6000 పెంచాలి**
**- ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కరిగిలా దశరథం**



**బిజినపల్లి మేజర్ న్యూస్:** నేడు నాగర్కర్నూల్ జిల్లా కేంద్రానికి ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ రానున్నట్లు ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కరిగిల్ల దశరథం అన్నారు ఆదివారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలోప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికలాంగుల పెన్షన్ రూ 6000 కు పెంచాలని, వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు నేత , గీత , బీడీ కార్మికుల పెన్షన్ రూ 4000 కు పెంచాలని, అలాగే పూర్తి స్థాయి కండరాల క్షీణత వ్యాధి కలిగిన వారికి రూ 15000 పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 13న హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో నిర్వహించబోయే వికలాంగుల చేయూత పెన్షన్దారుల మహా గర్జన ఛలో హైదరాబాద్ విజయవంతం చేయడానికై ఈనెల 21 న ఉదయం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని సాయి గార్డెన్ లో జరుగు సన్నాహాక సభకు విచ్చేస్తున్న మహాజన నేత పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ రాకను విజయవంతం చేయాలని కోరారు అనంతరం వికలాంగుల పెన్షన్ దారుల కమిటీ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఆడెపు నాగార్జున మాదిగ. మద్దిలేటి మాదిగ జిల్లా ఇంచార్జ్ లు కో- ఇంచార్జి లు గూట విజయ్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# రేవల్లి మండలం లో అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాలుగా మారిన రైతు వేదికలు.....

**- మధ్యాహ్నం నుండే తాగి ఊగుతున్న మందుబాబులు....**
**- పోలీసుల పర్యవేక్షణ లేక బరి తెగిస్తున్న తాగుబోతులు...**





**రేవల్లి మేజర్ న్యూస్ :** రేవల్లి మండలంలో గత ప్రభుత్వంలో రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని నిర్మించిన రైతు వేదికలు నేడు తాగుబోతులకు అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడే వారికి అడ్డాలుగా మారాయి .. ప్రతిరోజు మధ్యాహ్నం అయ్యిందంటే చాలు తాగుబోతులు రైతు వేదికల్లో మద్యం సేవిస్తూ పేకాట ఆడుతూ తమను ఎవరు ఏమి చేయలేరు అని పోలీసులకు సవాలు విసురుతున్నారు.. తాగిన మైకంలో మందుబాబులు ఏమి చేస్తున్నారో వారికె తెలియని పరిస్థితి కాలి సీసాలను ధ్వంసం చేయడంతో రైతు వేదికల్లో పగిలిన గాజు సీసాల తో రైతు వేదికలు ధ్వంసం అవుతున్నాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినాక అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం రైతులను రాజులుగా చేయాలనీ ఉద్దేశం తో వారిని పలు విధాల ఆధునిక సాంకేతిక అభివృద్ధి తో ముందుకు తీసుకుపోవాలనే ఆలోచనతో, వారికి ఎప్పటికప్పుడు ఆధునిక అభివృద్ధి అందుబాటులో ఉంచాలని ఉద్దేశం తో మండల కేంద్రంతో పాటు కొన్ని గ్రామాలను కలుపుతూ రైతు క్లస్టర్ గా ఏర్పాటు చేయడం జరిగింది. ఒక్కొక్క క్లస్టర్ కు కొన్ని లక్షల రూపాయలు ఖర్చు చేసి రైతు వేదిక ల నిర్మాణం చేయడం జరిగింది. కానీ ఇప్పుడు రైతువేదికల వద్దా ఏ పనులు సజావుగా సాగటం లేదు, అవసరం ఉన్నపుడు మాత్రమే అక్కడికి అధికారులు వచ్చి వెళ్తున్నారు. వాటిపై ఎవరు శ్రద్ధ చూపడం లేదు.ముఖ్యంగా వాటిని గ్రామాలకు దూరంగా నిర్మాణం జరిగింది. అవి గ్రామానికి దూరంగా ఉండటం వల్ల వాటిపై నిఘా లేక భద్రత కొరవైంది. అక్కడ సీసీ కెమెరాలను ఏర్పాటు చేయకపోవడం వల్ల అక్కడ నిత్యం అక్కడ అసాంఘిక కార్యక్రమాల వేదికలుగా తయారయ్యాయి. ఈ రైతు వేదికలు రైతుల కన్నా మందుబాబులకు ఎక్కువగా ఉపయోగపడుతుంది. ఇదే అధనుగా భావించ కొంత మంది వాటిలో అసాంఘిక కార్యక్రమాలు చేస్తున్నారు. చీకటి పడితే చాలు కొంతమంది మందుబాబులు కలిసి వెళ్లి అక్కడ సెట్టింగ్ చేసి మందు తాగడం చేస్తున్నారు. చీకటింతే సాలు వారు అక్కడే మందు తాగి తందానా లు ఆడు తున్నారు. ఇలాంటి వాటిపై, అధికారులకు పోలీస్ వారికి ఫిర్యాదు చేసిన పరిష్కారం కావడం లేదు, పర్యవేక్షణ లేకపోవడం వల్ల గుర్తు తెలియని వ్యక్తులు రైతు వేదికలను ద్వంసం కూడా చేస్తున్నారు. ఇప్పటికైనా రైతు వేదికలను కాపాడేందుకు అధికారులు చర్యలు తీసుకొని వాటిని సంరక్షించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.



రేవల్లి మండలంలో మూడు రైతు వేదికలు....నాగపూర్, గౌరీదేవిపల్లి, శానయిపల్లి గ్రామాలకు నాగపూర్ గ్రామ సమీపంలో, కేశంపేట, తల్పనూర్, పాత తండా గ్రామాల కు తల్పనూర్ గ్రామంలో, రేవల్లీ, కొంకలపల్లి గ్రామాలకు రేవల్లీ గ్రామ సమీపంలో రైతు వేదికలు ఉన్నాయి. తల్పనూర్ లు రైతు వేదిక ఊరు చివరలో ఉండగా, రేవల్లీ రైతు వేదిక గ్రామానికి ఒకటిన్నార కిలోమీటర్ దూరంలో, నాగపూర్ గ్రామ శివారులో ఉన్నాయి. నాగపూర్ గ్రామ రైతు వేదికను రైతు వేదిక అనేకన్నా మందుబాబుల అడ్డా గా పేర్కొనవచ్చు,రైతు వేదిక చుట్టూ ఎటు చుసిన ఖాళీ మద్యం సిసలు, బీరు సీసాల ముక్కలు,సిగరెట్ లు, ఇతరత్ర సామాగ్రి కనిపిస్తున్నాయి.తలుపులు పాక్షికంగా ధ్వంసం అయ్యాయి. కొన్ని కిటికీ లు పగిలిపోవడం జరిగింది. గత నెలలో తల్పనూర్ గ్రామ రైతు వేదిక లొ తలుపులు ధ్వంసం చేయడం జరిగిందని గ్రామస్థులు ఆరోపించడం జరిగింది.రేవల్లీ రైతు వేదిక తలుపులు ధ్వసం కాగా వాటికీ కొత్త తలుపులు భీగించరు.

**సి సి కెమెరాలు ఏర్పాటు చేసి నిఘా పెడతాం....**
**ఎస్ ఐ రజిత రేవల్లి..**




రైతు వేదికలలో గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసలకు పాల్పడుతున్నారని, మందు బాబుల కు అడ్డలుగా మరి అసంఘిక చర్యలకు పాల్పడుతున్నారని తమకు గతంలో ఆయా గ్రామాల ప్రజల నుంచి పిర్యాదు లు వచ్చాయని ఎస్ ఐ రజిత తెలిపారు. ఆయా గ్రామాల లో ఉన్న రైతు వేదికల పై గ్రామ పోలీస్ అధికారులకు పక్క గా ఆదేశాలు ఇచ్చి నిఘా పెడతాం అని అలాగే ఎవరైనా రైతు వేదికల వద్దా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే వారిని గుర్తించి పోలీస్ లకు సమాచారం ఇవ్వాలని అలాగే ఇప్పుడు అన్ని గ్రామలలో రక్షణ చర్యలలో భాగంగా సీసీ కెమెరా లు ఏర్పాటు చేశామని, వాటిలో కొన్ని రైతు వేదికల వద్దా ఏర్పాటు చేసేవిదంగా చర్యలు తీసుకుంటామని ఎస్ ఐ రజిత తెలిపారు.

## రెడ్డి కార్పొరేషన్ కార్యవర్గాన్ని వెంటనే ఏర్పాటు చేయాలి:

### ఉమ్మడి జిల్లా అధ్యక్షులు తూము ఇంద్రసేనారెడ్డి




**మహబూబ్ నగర్,మేజర్ న్యూస్:** పాలమూరు రెడ్డి సేవా సమితి ఉమ్మడి జిల్లా ఆధ్వర్యంలో ఆదివారం రాజా బహదూర్ రెడ్డి కన్వెన్షన్ సెంటర్ నందు నిర్వహించిన కార్యవర్గ సమావేశాన్ని అధ్యక్షులు తూము ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా విచ్చేసిన అన్ని జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు ఈ కార్యక్రమానికి హాజరైనారు. ఈ సందర్భంగా తూము ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత ముఖ్యమంత్రి గతంలో ప్రకటించిన విధంగా పేద రెడ్ల అభ్యున్నతి కొరకు రెడ్డి కార్పొరేషన్ కు చట్టబద్ధత కల్పించి, కార్యవర్గాన్ని వెంటనే ఏర్పాటు చేయాలని అలాగే రెండు వేల కోట్ల రూపాయలలతో నిధులు కేటాయించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అలాగే కేంద్ర రాష్ట్ర స్థాయిలో నిర్వహించే అన్ని విద్య ఉద్యోగ నియామకాల్లో ఈడబ్ల్యూఎస్ పథకాన్ని సంపూర్ణంగా అమలుపరచాలని కోరారు. తమ సంస్థ ద్వారా చదువులో ముందంజలో ఉన్న పేద విద్యార్థులకు ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్నామని అలాగే వివిధ ప్రమాదాల్లో గాయపడిన పేద రెడ్లకు వైద్య సహాయం కొరకు ఆర్థిక సహాయాన్ని కూడా అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి వేపూరు రాజేందర్ రెడ్డి, కోశాధికారి మల్లు నరసింహారెడ్డి,సహాధ్యక్షులు పసుల ధనంజయ రెడ్డి, ఉపాధ్యక్షులు వెంకట్రాంరెడ్డి, ప్రచార కార్యదర్శి ఎన్. సురేందర్ రెడ్డి, కార్యదర్శి కోటేశ్వర్ రెడ్డి, పరమేశ్వర రెడ్డి,నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు దొడ్ల నారాయణరెడ్డి, నారాయణపేట అధ్యక్ష కార్యదర్శులు వెంకట్రాంరెడ్డి, వెంకటరెడ్డి, కొడంగల్ నియోజకవర్గం అధ్యక్షులు దశరథ రెడ్డి, కల్వకుర్తి నియోజకవర్గ కార్యదర్శి అరవింద్ రెడ్డి, శేఖర్ రెడ్డి, తిరుపతిరెడ్డి,వనపర్తి మేగారెడ్డి, జయపాల్ రెడ్డి,మల్లారెడ్డి ,శ్రీధర్ రెడ్డి, పట్టణ మహిళా విభాగం అధ్యక్ష కార్యదర్శులు మల్లు సరస్వతి స్వరూప పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ వల్ల రైతు కూలి మృతి



**ఊట్కూర్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని అమీన్పూర్ కు చెందిన ఓ వ్యక్తి విద్యుత్ షాక్ తో ఆదివారం మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది స్థానికులు వివరాల ప్రకారం కురువ మల్లేష్ పగిడి మారి కురువ బాలరాజు ఇంట్లో పెయింటింగ్ వేస్తూ ప్రమదవ శత్తు విద్యుత్ వైర్లు తగిలి షాక్ కొట్టడంతో నారాయణపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు డాక్టర్లు ప్రథమ చికిత్స చేసి పాలమూరు ఎస్వీఎస్ కి తరలించారు అక్కడ నుండి మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ కి తరలించారు చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందడం జరిగింది దీంతో కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని భారతీయ కిసన్ సంఘ్ నాయకులు డిమాండు చేశారు.

## ఘనంగా బంగారు మైసమ్మ బోనాలు



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని పోమాల గ్రామంలో ఆదివారం బంగారు మైసమ్మకు బండ్లు,బోనాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి బోనం సమర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, నాయకులు,యువకులు ఆడపడుచులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీ వ్యక్తి మృతి


**కృష్ణ మేజర్ న్యూస్ :** గుర్తుతెలియని వాహనం ఢీ కొట్టడంతో ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతిచెందాడు. మక్తల్ నియోజకవర్గం కృష్ణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం మద్యరాత్రి 2 గంటల సమయంలో చోటు చేసుకుంది. ఎస్సై ఎస్ఎం. నవీద్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని గురుజాల గ్రామానికి చెందిన శంకర్ (30) కర్ణాటక లో నివాసం ఉంటూ ఊరిలోని తమ కుటుంబ సభ్యులను చూడటానికి మధ్య రాత్రి 2 గంటల సమయంలో టైరోడ్డ్ దగ్గర బస్సు దిగాడు. తన గ్రామానికి వెళ్లేందుకు వాహనాలు లేకపోవడంతో అక్కడి నుంచి కాలినడకన నడుచుకుంటూ వెళ్ళుతున్న సమయంలో జాతీయ రహదారి 150 హిందూపూర్ సమీపంలో గుర్తుతెలియని వాహనం ఢీకోనడంతో వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. రాత్రి సమయంలో కావడంతో మృతదేహాన్ని గమనించకుండా వాహనాలు వెళ్లాయి. దీంతో మృతదేహం గుర్తించలేని విధంగా నుజ్జునుజ్జయిందన్నారు. పెట్రోలింగ్ పోలీసులు ఘటన స్థలాన్ని చేరుకుని మృతదేహాన్ని మక్తల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతిని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## ఎన్ఆర్ఐ నంగి దేవేందర్ రెడ్డిని పరామర్శించిన మంత్రి....



**నర్వ మేజర్ న్యూస్:** బాల్కొండ నియోజకవర్గంలో గల్ఫ్ మృతులపై చర్చకు సిద్ధమా అనే కార్యక్రమానికి ఎన్ఆర్ఐ నంగి దేవేందర్ రెడ్డి వెళ్లిన సమయంలో నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు దాడి చేసి గాయపరిచారు.ఆదివారం ఆయన స్వగ్రామంలో రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరితో పాటు నర్వ కాంగ్రెస్ నాయకులు పోలీస్ చంద్రశేఖర్ రెడ్డి.మండల అధ్యక్షుడు బీసం చెన్నయ్య సాగర్.శ్రీనివాస్ రెడ్డి.శేఖర్ రెడ్డి తదితరులు పరామర్శించారు.

## ప్రమాదపుటంచున ట్రాన్స్ఫార్మర్లు



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని దయాపంతులపల్లిలో గ్రామ విద్యుత్ అవసరాలు తీరుస్తున్న ట్రాన్స్ఫార్మర్లలను ఏలాంటి రక్షణ ఏర్పాటు కానీ,ఏలాంటి జాగ్రత్త చర్యలు లేకపోవడంతో ట్రాన్స్ఫార్మర్ల చుట్టూ చెట్ల పొదలు అల్లుకొని ప్రమాద భరితంగా ఉన్నాయి.విద్యుత్ అధికారులు వెంటనే స్పందించి ఏలాంటి ప్రాణనాష్టం జరగక ముందే తగిన జాగ్రత్త చర్యలు చేపట్టాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## ఘనంగా జనసేన క్రియాశీల సభ్యత్వ కార్డుల పంపిణీ





**మక్తల్ మేజర్ న్యూస్ :** జనసేన పార్టీ క్రియాశీల సభ్యత్వ కార్డుల పంపిణీ కార్యక్రమం పట్టణ కేంద్రంలోని వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ లో మక్తల్ నియోజకవర్గ నాయకులు డాక్టర్ మణికంఠ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉమ్మడి మహబూబ్ నగర్ యూత్ అధ్యక్షుడు బైరోపోగు సాంబశివుడు వనపర్తి జిల్లా కో ఆర్డినేటర్ ముకుందనాయుడు విద్యార్థి విభాగం అధ్యక్షులు శరత్ గౌడ్, పొడిగంటి సాయి శ్యామ్, రాములు,కరీంనగర్ నాయకులు చిట్టి ఉదయ్ కుమార్ రెడ్డి లు హాజరై సభ్యత్వం కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...నిరంతరం కార్యకర్తల క్షేమం గురించి ఆలోచించే జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కార్యకర్త కుటుంబానికి అండగా ఉండాలనే ఉద్దేశంతో ప్రారంభించిన ప్రమాద భీమా యాక్సిడెంటల్ ఇన్సూరెన్స్ 5,00,000 రూపాయలు,అని పవన్ కళ్యాణ్ మీద నమ్మకంతో క్రియాశీలక సభ్యత్వం నమోదు చేయించుకున్న మక్తల్ నియోజకవర్గ క్రియా శీలక వాలంటీర్ లకు జనసైనికులకు ధన్యవాదాలు అని అలాగే పవన్ కళ్యాణ్ ఆదేశిస్తే స్థానిక ఎన్నికలలో పోటీ చేయుటకు మక్తల్ నియోజకవర్గ జనసేన నాయకులు సిద్ధంగా ఉన్నారు.అని పవన్ కళ్యాణ్ చేసే మంచి కార్యక్రమలు ప్రతి ఇంటికి తీసుకువెళ్లి ప్రతి ఒక్కరికి వివరించి క్షేత్రస్థాయిలో బలోపేతం చేయాలనీ క్రియాశీలక వాలంటీరలకు నిర్ధాశించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మక్తల్ నియోజకవర్గ జనసేన పార్టీ సీనియర్ నాయకులు హనుమంతు,రామన్ గౌడ్, గౌడి బాల్ రెడ్డి,శివ ప్రసాద్, భీమేష్,శ్రీను, అంజప్ప ,చిట్యాల నర్సిములు, ఆంజనేయులు ఆనంద్ రమేష్ ఉమేష్ శివ గౌడి రవీందర్ రెడ్డి మల్లేష్ బాలు జనసేన పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంఘాలు ఏర్పాటు చేసుకొని, రైతాంగం సంఘటితం కావాలి

**- అఖిలభారత ఐక్య రైతుల సంఘం లీడర్స్**




**మద్దూర్ మేజర్ న్యూస్:** అఖిలభారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకేఎస్) నారాయణపేట డివిజన్ ప్రథమ మహాసభ మద్దూర్ మండల కేంద్రంలో చెన్నారెడ్డి అధ్యక్షత వహించగా ఈ సభలను పి వై ఎల్ రాష్ట్ర నాయకుడు పి రామకృష్ణ ప్రారంభించగా ముఖ్య వక్తగా హాజరైన అఖిలభారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకేస్) రాష్ట్ర ఉపాధ్యక్షులు బి రాము, జిల్లా కార్యదర్శి బి యాదగిరి మాట్లాడుతూ రైతులు సంఘాలు ఏర్పాటు చేసుకొని చైతన్యం కావాలని పైథాన్ గానికి పిలుపునిచ్చారు. దేశంలో రైతుల పండించిన పంటలకు స్వామినాథ సిఫారసులకు అనుగుణంగా మద్దతు ధరలు నిర్ణయించి గ్యారెంటీ చట్టం చేయాలన్నారు. 2014 లో బిజెపిపార్టీ తాము అధికారంలోకి వస్తే స్వామినాథ సిఫారసులకు అనుగుణంగా రైతులు పండిస్తున్న పంటలకు మద్దతు ధరలు నిర్ణయించి వాటి అమలుకై మద్దతు ధరల గ్యారెంటీ చట్టం చేస్తామని, 2022 నాటికి రైతుల ఆదాయం రెట్టింపు చేసి రైతులను ధనవంతులుగా మారుస్తానని చెప్పారు. రైతులు తమ పంటలను నిలువ చేసుకొని మార్కెట్లో తమకు గిట్టుబాటు ధరకు అమ్ముకునే వెసులుబాటు కల్పించి మార్కెట్లో దళారీ వ్యవస్థను లేకుండా చేస్తామన్నారు. అధికారంలోకి వచ్చిన కొద్ది రోజులకే కార్పొరేట్ వ్యవసాయ నల్ల చట్టాలను తీసుకువచ్చి రైతులకు గుదిబండగా మార్చారు. దేశ రైతాంగం కార్పొరేట్ వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఢిల్లీ కేంద్రంగా ఉద్యమించి సాక్షాత్తు దేశ ప్రధాని నరేంద్ర మోడీ క్షమాపణ కోరుతూ నల్ల చట్టాలను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారని అన్నారు. జులై 25 న నారాయణపేట జిల్లా కేంద్రంలో జరుగు జిల్లా మహాసభలను రైతులు, ప్రజలు,ప్రజాస్వామ్యవాదులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకేఎస్)జిల్లా నాయకులు సిద్దు బి నారాయణ, బాలకృష్ణ, ఏ రాములు, తాయప్ప, కిచ్చి సాయప్ప, జిల్లా ఉపాధ్యక్షులు అంబటి నరసింహులు, పి వై ఎల్, పి డి ఎస్ యు నాయకులు కొండ అంజి,వై అంజి, శ్రీహరి ఆయా గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు. 45

## స్థానిక సంస్థల్లో బీఎస్పీ సత్తా చాటుతాం...

**- బీఎస్పీ నారాయణ పేట జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్...**



**మక్తల్ మేజర్ న్యూస్ :** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఎస్పీ సత్తా చాటుతామని జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్ అన్నారు.ఆదివారం పట్టణ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఆధిపత్య కుల పార్టీలైన కాంగ్రెస్,బీఆర్ఎస్, బీజేపీ లను చిత్తుగా ఓడించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.మూడు పార్టీల ఎజెండా ఒక్కటేనని,పథకాల పేరుతో బహుజన ప్రజలను మోసం చేసి ఆధిపత్య కుల నాయకులే అధికారం చలాయిస్తున్నారని మండిపడ్డారు.అధికారం ఒక్క కులానికి పరిమితమయ్యిందంటూ విమర్శించారు.బహుజన సమాజం ఆత్మ గౌరవం కేవలం బీఎస్పీ తోనే సాధ్యమన్నారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బహుజన్ సమాజ్ పార్టీని ఆదరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఈసీ మెంబర్ జుట్ల నరేందర్,జిల్లా కార్యదర్శి బండారి చంద్ర శేఖర్,మక్తల్ అసెంబ్లీ ఇంచార్జ్ పాలెం వెంకటయ్య,మక్తల్ మండల అధ్యక్షులు పరుశు రాం,అసెంబ్లీ నాయకులు కేవీ నరసింహ, కరకు బస్వరాజ్, కృష్ణ మండల అధ్యక్షులు మల్లికార్జున్, బీఎస్పీ నాయకులు మల్ రెడ్డి,లక్ష్మణ్, అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
సోమవారం
21 జూలై 2025

# "మహిళల ఆర్థిక భద్రతకు కెనరా ఏంజెల్!"

**● లీడ్ బ్యాంక్ మేనేజర్ శివ ప్రసాద్ ● క్యాన్సర్ బీమా, డెబిట్ కార్డు, డిస్కౌంట్లతో మహిళలకు ప్రత్యేక సేవింగ్స్ ఖాతా**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్( జూలై 20):** మహిళలు ఆర్థికంగా స్వావలంబిగా మారేందుకు ఉపకరించేలా కెనరా బ్యాంక్ ఒక వినూత్న సేవను ప్రారంభించింది. మహిళల కోసం ప్రత్యేకంగా రూపొందించిన "కెనరా ఏంజెల్" సేవింగ్స్ ఖాతా గురించి జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ శివ ప్రసాద్ ఒక ప్రకటన ఆదివారం లో వివరాలు వెల్లడించారు.

**"ఒక్క ఖాతాతో అనేక ప్రయోజనాలు" – శివ ప్రసాద్**

"18 నుంచి 69 ఏళ్ల మధ్య వయస్సు గల మహిళలు ఈ ఖాతా ద్వారా తమ డబ్బును భద్రంగా నిల్వ చేయడమే కాకుండా, ఆరోగ్య భద్రత, ప్రత్యేక ఆఫర్లు, డెబిట్ కార్డు లాంటి అనేక ప్రయోజనాలను పొందవచ్చు" అని శివ ప్రసాద్ పేర్కొన్నారు.

**ఇన్షూరెన్స్‌తో భరోసా..**

ఈ ఖాతాదారులకు క్యాన్సర్ కేర్ ఇన్సూరెన్స్, పర్సనల్ యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ లభిస్తాయని, అనుకోని పరిస్థితుల్లో ఆర్థిక భారం తగ్గించేందుకు ఇది కీలకంగా ఉంటుందని తెలిపారు.



**విశిష్ట డెబిట్ కార్డు – డిస్కౌంట్ల జత..**

ఖాతా ఓపెన్ చేసిన ప్రతి మహిళకు రూపే ప్లాటినమ్ డెబిట్ కార్డు మంజూరు చేస్తారని, దీని ద్వారా పలు బ్రాండ్ల వద్ద డిస్కౌంట్లు, క్యాష్‌బ్యాక్‌లు, ప్రత్యేక ఆఫర్లు అందుబాటులో ఉంటాయని వివరించారు.

**ఖాతా ప్రారంభ ప్రక్రియ ఇలా..**ఖాతా తెరవాలనుకునే మహిళలు సమీప కెనరా బ్యాంక్ బ్రాంచ్‌ను సంప్రదించాలని, అప్లికేషన్ ఫారం, ఫోటో, పాన్ కార్డు/ఫారం 60, గుర్తింపు మరియు చిరునామా రుజువులను సమర్పించాల్సి ఉంటుందని శివ ప్రసాద్ తెలిపారు.

# నిర్మాన్ స్పిన్నర్స్‌లో 300 ఉద్యోగాలు

**అర్హులైన వారికి శిక్షణ, వసతి, పలు సదుపాయాలు**

**ఉపాధి కల్పన అధికారి యం. రాధిక**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్, జూలై 20:** సిద్దిపేట జిల్లా వర్గల్ మండలం తునికి ఖల్సాలో ఉన్న నిర్మాన్ సీతారామ్ స్పిన్నర్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలో 300 మెషిన్ ఆపరేటర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఉపాధి కల్పన అధికారిణి యం. రాధిక తెలిపారు. పదో తరగతి లేదా ఇంటర్మీడియట్ అర్హతలు ఉన్నవారు ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకోవచ్చని, విద్యలేనివారూ అర్హులేనని పేర్కొన్నారు.ఉద్యోగార్థుల వయస్సు 18 నుంచి 40 ఏళ్ల మధ్య ఉండాలి. నెలకు రూ.10,000 నుంచి రూ.17,000 వరకు వేతనం చెల్లించనున్నారు. రోజుకు 8 నుంచి 12 గంటల షిఫ్టుల్లో విధులు నిర్వహించాల్సి ఉంటుంది.

ఎంపికైన అభ్యర్థులకు ఉచిత శిక్షణ, బ్యాచిలర్ పురుషులకు ఉచిత వసతి, మహిళల కోసం ప్రత్యేక హాస్టల్, తాగునీరు, ఉచిత భోజనం, వైద్య సదుపాయాలు, పిల్లల కోసం ప్లే స్కూల్ లాంటి సౌకర్యాలు ఉంటాయని ఆమె వివరించారు. అదనంగా హజర్ బోనస్, రెఫరల్ స్కీం, సీనియారిటీ ప్రోత్సాహకాలు, పీఎఫ్, ఈఎస్ఐ, గ్రూప్ యాక్సిడెంట్ పాలసీ, డెంటల్ చికిత్సకు సబ్సిడీ, క్యాంపస్‌లో సూపర్ మార్కెట్, ఏటీఎం వంటి సౌకర్యాలు కూడా కల్పించనున్నట్టు చెప్పారు.ఇతర వివరాలకు 7055102200, 9866465024, 7386809422 నెంబర్లలో సంప్రదించాలని యం. రాధిక సూచించారు.



# కులాంతర వివాహం చేసుకున్న జంటకు రక్షణ కల్పించాలి

**కేవీపీస్, ప్రజా సంఘాలు**

**యాలాల మేజర్ న్యూస్:(జూలై 20)** మండలం జుంటిపల్లి గ్రామానికి చెందిన కర్నె రాకేష్,సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం జిల్లెలగూడ గ్రామానికి చెందిన సరిత ఒకరికొకరు మనస్ఫూర్తిగా ప్రేమించుకుని పెళ్లి చేసుకోవడం జరిగింది.ఈసందర్భంగా రాకేష్ సరిత జంటకు రక్షణ కల్పించాలని యాలల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది.కులాంతర వివాహం చేసుకున్న జంటకు పూర్తి మద్దతుగా వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్,)వ్యవసాయ కార్మిక సంఘం,ఎమ్మార్పీఎస్ నిలిచాయి.ఈ సందర్భంగా కేవీపీస్ జిల్లా ప్రధాన కార్యదర్శి, ఉప్పలి మల్కయ్య,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు యు.బుగ్గప్ప మాట్లాడుతూ..కుల మతాంతర వివాహాలు చట్టవిరుద్ధం కాదని,చట్టబద్ధమైనని వివాహం సహజీవన ఒప్పందమని,పౌర సమాజం, ప్రోత్సహించాని తెలియజేశారు.



# బోనమెత్తిన పగిడిపల్లి కట్టమైసమ్మ తల్లీ..!



**● మమ్మేలూ.. జుంటుపల్లి ప్రాజెక్టు కట్టమైసమ్మ తల్లీ..!**

**● పగిడిపల్లిలో ఘనంగా ఆషాడం బోనాలు**

యాలాల మేజర్ న్యూస్:(జూలై 20) అమ్మ చల్లంగా దీవించు అంటూ..! ఆదివారం పగిడిపల్లి జుంటుపల్లి ప్రాజెక్టు దగ్గర కట్టమైసమ్మ దేవాల యంలో అమ్మవారికి బోనాలు సమర్పించారు. ప్రతి ఏటా ఆషాఢ మాసంలో అంగరంగ వైభవంగా నిర్వహించే బోనాల పండుగ ఈ సంవత్సరం కూడా కన్నుల పండుగగా జరిగింది.పగిడిపల్లి, జుంటుపల్లి వాసులు హాజరై మహిళలు గ్రామంలో బోనాలను ఊరేగింపుగా తీసి, అమ్మవారికి నైవేద్యం సమర్పించారు.కోరిన కోరికలు తీర్చే పేరున్న కట్టమైసమ్మను భక్తులు దర్శనం చేసుకున్నారు, ఈకార్యక్రమంలో గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు,



# ఘనంగా చేవెళ్లలో బోనాల ఉత్సవాలు....



అమ్మవారి ఆలయం వద్ద బోనాలతో మహిళలు

**చేవెళ్ల, మేజర్‌న్యూస్ (జూలై 20)** :ఆషాడమాసం బోనాల ఉత్సవాలు ఆదివారం చేవెళ్ల పట్టణ కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో ఘనంగా జరిగాయి. బోనాల ఉత్సవాల సందర్భంగా చేవెళ్ల పట్టణ కేంద్రంలోని ఆయా కాలనీల్లో బోనాల ఉత్సవాలు కన్నుల పండువగా నిర్వహించారు. మహిళలు బోనాలను అందంగా ముస్తాబు చేసి బోనాలను ఎత్తుకుని అమ్మవార్లకు సమర్పించారు. ఊరేగింపులో పోతురాజుల విన్యాసాలు, శివసత్తుల పునాకాలు, డప్పుచప్పుళ్లతో బోనాల ఊరేగింపు ఘనంగా సాగింది. చేవెళ్లలో ఉన్న అన్ని గ్రామ దేవతల ఆలయాలను చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్యతో పాటు నాయకులు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈకార్యక్రమంలో రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు, మహిళలు, భక్తులు తదితరులు ఉన్నారు.



అమ్మవారి ఆలయం వద్ద బోనాలతో మహిళలు, పోతరాజులు

# కొండారెడ్డిపల్లి పాఠశాలకు బెంచ్‌లు అందజేత



కొండారెడ్డిపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు బెంచీలను అందజేస్తున్న జూనియర్ ఛాంబర్స్ చారిటబుల్ ట్రస్ట్ బెంచీమార్క్ సంస్థ చెర్మెన్ నాగశ్రీధర్ తదితరులు

**కేశంపేట, మేజర్‌న్యూస్ (జులై 20):** కేశంపేట మండలం కొండారెడ్డిపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు ఆదివారం సికింద్రాబాద్‌కు చెందిన జూనియర్ ఛాంబర్స్ చారిటబుల్ ట్రస్ట్ సంస్థ 40 బెంచీలను అందజేసింది. పాఠశాలకు బెంచీలు అందించిన సంస్థ ప్రతినిధులకు పాఠశాల ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జూనియర్ ఛాంబర్స్ చారిటబుల్ ట్రస్ట్ బెంచీమార్క్ సంస్థ చైర్మెన్ నాగశ్రీధర్, జడ్పిహెచ్ఎస్, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు చక్రధర్‌రావు, మల్లికార్జున్, ఉపాధ్యాయులు విష్ణువర్ధన్‌రెడ్డి, చెన్నప్ప, రాజ్‌కుమార్‌రెడ్డి, రవికుమార్, లావణ్య, కవిత, వినీత్, విద్యార్థులు పాల్గొన్నారు.

# కుక్కల దాడిలో గొర్రెలు మృతి



అల్వాలలో కుక్కల దాడిలో మృతి చెందిన గొర్రెలు

**కేశంపేట, మేజర్‌న్యూస్ (జులై 20):**

కేశంపేట మండలం అల్వాలలో శనివారం రాత్రి కుక్కల దాడిలో 4 గొర్రెలు మృత్యువాత పడ్డాయి. గ్రామానికి చెందిన కురువ మల్లేష్‌కు చెందిన గొర్రెలను తన దొడ్డిలో ఉంచాడు. అర్ధరాత్రి సమయంలో కుక్కల గుంపు దొడ్డిలోని గొర్రెలపై దాడి చేసి చంపాయి. కుక్కల దాడిలో మృతి చెందిన గొర్రెల విలువ సుమారు 50 వేలకు పైగా ఉంటుందని గ్రామస్తులు తెలిపారు. నష్టపోయిన రైతు మల్లేష్‌ను ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

సామాజిక రంగంలో తనకంటూ ఓ ప్రత్యేకతను సాధించే విధంగా

# నూతన పాలకవర్గం కృషి చేయాలి

- పోచారం మున్సిపల్ మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి



నూతన అధ్యక్షుడు బోయపల్లి రాజేశ్వర్ రెడ్డి



నూతన ప్రధాన కార్యదర్శి యంజాల శివ గౌడ్

ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్(జులై 20): సూర్య యూత్ నూతన కమిటీ సామాజిక రంగంలో తనకుంటూ ఒక ప్రత్యేకత సాధించే విధంగా ముందుకు సాగాలని పోచారం మున్సిపాలిటీ మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధి అన్నోజిగూడ యాదాద్రీ పార్కులో ఆదివారం మాజీ చైర్మన్ కొండల్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సూర్య యూత్ సమావేశంలో యూత్ నూతన అధ్యక్షుడిగా బోయపల్లి రాజేశ్వర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా యంజల శివ గౌడ్, ఉపాధ్యక్షులుగా బొక్క వినయ్ రెడ్డి, గాంధారి ప్రశాంత్, కోశాధికారిగా బి.భవానీ శంకర్ యాదవ్, కార్యదర్శులుగా యంజల ప్రదీవ్, రఘురాం రెడ్డి, ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు నల్లవెల్లి వినోద్, ఎం.శివారెడ్డి, మని కిషోర్, ఈశ్వర్, అల్వాల శాండి, మట్ట పవన్, సోషల్ మీడియా కన్వీనర్లు డి.విశ్వ ముదిరాజ్, వినయ్ శర్మ, జవాజీ అవినాష్ లు ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఇప్పటి వరకు పాలకవర్గం సభ్యులుగా కొనసాగిన అధ్యక్షుడు జవాజి శరత్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి పావులూరి లోకేష్, కోశాధికారి అల్వాల సంతోష్ లను మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి శాలువాలు కప్పి సత్కరించారు. ఈ మేరకు కొండల్ రెడ్డి మాట్లాడుతూ యూత్ ఆధ్వర్యంలో ఎన్నో సామాజిక కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, నేటి పరిస్థితులకు అనుగుణంగా నూతన పాలకవర్గం యూత్ ద్వారా మరిన్ని సామాజిక కార్యక్రమాలతో ముందుకు సాగాలని కోరారు. అనంతరం నూతన అధ్యక్షుడు బోయపల్లి రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో యూత్ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్న సభ్యులందరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సామాజిక శ్రేయస్సు కోసం ఐక్యతతో శక్తివంచన లేకుండా ముందుకు వెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పోచారం మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నానావత్ రెడ్యా నాయక్, నాయకులు బోయవల్లి సత్తిరెడ్డి, నల్లవెల్లి శేఖర్ ముదిరాజ్, యంజాల భాస్కర్ గౌడ్, కె.ఎం రెడ్డి, పసులాది కుమార్, కాసుల వెంకటేష్, మట్టా రమేష్, సింగారం మహేష్, శ్రీకాంత్, విక్రమ్ గౌడ్, కృష్ణ గౌడ్, తిరుమల్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, కొంతం కిరణ్, యంజాల కార్తీక్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## సీడ్ బాల్స్ ద్వారా మనం

# కృత్రిమ పద్ధతిలో అడవులను సృష్టించవచ్చు...

పరిగి సబ్ జైల్ సూపరిండెంట్ రాజ్ కుమార్



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జూలై 20):**
సీడ్ బాల్స్ ద్వారా మనం కృత్రిమ పద్ధతిలో అడవులను సృష్టించవచ్చునని పరిగి సబ్ జైల్ సూపరిండెంట్ రాజ్ కుమార్ తెలిపారు.జైళ్ళ శాఖ డీజి డాక్టర్ సౌమ్య మిశ్రా ఆదేశాల మేరకు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన వనమహొత్సవం 2025 కార్యక్రమంలో భాగంగా పరిగి సబ్ జైలు సూపర్ఇండెంట్ రాజ్ కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం పరిగి ప్రాంత శివారు కొడంగల్ రోడ్ కి ఇరు వైపుల ఖాళీగా ఉన్న బీడు భూముల యందు 2000 సీడ్ బాల్స్ చల్లారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....సీడ్ బాల్స్ చల్లడం అనేది తక్కువ శ్రమతో ఎక్కువ విస్తీర్ణంలో మొక్కలు నాటే కార్యక్రమం అని అన్నారు. సీడ్ బాల్స్‌లో ఉండే విత్తనాలు వర్షాకాలంలో వర్షాన్ని వినియోగించుకొని మొక్కలుగా మొక్కలు వృక్షాలుగా మారుతాయి అని ఈ సీడ్ బాల్స్‌కు నిర్దేశించిన ప్రదేశం అని కాకుండా ఎక్కువ విస్తీర్ణం ఆక్రమించుకుని మొక్కలుగా మారే అవకాశం ఉందన్నారు. ప్రత్యక్షంగా మొక్కలు నాటే అవకాశం లేని చోట కూడా ఈ సీడ్ బాల్స్ ద్వారా మనం పరోక్షంగా మొక్కలు నాటవచ్చునని అన్నారు. ఈ సీడ్ బాల్స్ ద్వారా మనం కృత్రిమ పద్దతి లో సహజ అడవులను కూడా సృష్టించవచ్చు అని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జైళ్ల శాఖ ఇప్పటివరకు 2 లక్షల సీడ్ బాల్స్ తయారు చేసి చల్లడం జరిగినది అని అదే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న జైళ్ల పెట్రోల్ బంక్‌లలో సీడ్ బాల్స్‌ని ఉచితంగా పంపిణి చేయడం జరుగుతున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో జైలు సిబ్బంది యాదగిరి, శ్రీను, పోలీస్ సిబ్బంది కృష్ణ, అక్షయ్, నరేష్ పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్‌తో పేద రైతు ఎద్దు మృతి

- మృతి చెందిన ఎద్దు విలువ రూ.70 వేలు
- లబోదిబోమంటు కన్నీరు పెట్టుకున్న పాడి బాధితుడు ర్యాలపేట్ అశోక్
- ప్రభుత్వం తమను ఆదుకోవాలంటున్న రైతు



**యాలాల మేజర్ న్యూస్ (జూలై20):**
మండలం పరిధిలోని అక్కంపల్లి గ్రామనికి చెందిన ర్యాలపేట్ అశోక్ ఎద్దు విద్యుత్ షాక్కు గురై మృతి చెందిన సంఘటన జుంటుపల్లి రామస్వామి దగ్గర శనివారం సాయంత్రం చోటుచేసుకుంది.బాధిత రైతు గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం అక్కంపల్లి గ్రామనికి ఎద్దు తన వ్యవసాయ పత్తి పొలం వద్ద గడ్డి మేస్తోంది.భారీ వర్షం కురవడంతో ఈ క్రమంలో పక్కనే ఉన్న విద్యుత్ వైరు షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందింది.దాని విలువ రూ.70 వేలు ఉంటుందని అన్నారు.తమను ప్రభుత్వం అలాగే ప్రజాప్రతినిధులు, అధికారులు ఆర్థికంగా ఆదుకోవాలని బాధిత రైతు కోరారు.ఈ కార్యక్రమంలో జుంటుపల్లి ఆసుపత్రి వెటర్నరీ ఏహెచ్ నారాయణ పరిశీలించారు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బోనాల పండుగలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కుటుంబం....



**బషీరాబాద్ ,మేజర్ న్యూస్ (జూలై 20):** బషీరాబాద్ మండల కేంద్రంలో గ్రామ దేవత ఎల్లమ్మ పోచమ్మ మైసమ్మ తల్లి ఆషాడం మాస బోనాల జాతర పురస్కరించుకొని భక్తులు పెద్ద సంఖ్యలో బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే తనయుడు రోహిత్ మల్కోడు నవ్య, కోడలు మొక్కులు తీర్చుకున్నారు.



## యాలాల నూతన ఎస్ఐగా విఠల్ బాధ్యతలు స్వీకరణ



యాలాల మేజర్ న్యూస్:(జూలై 20) పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐగా కొంపల్లి విఠల్ ఆదివారం పదవి బాధ్యతలు చేపట్టారు.ఇక్కడ ఎస్ఐగా పనిచేసిన గిరిన్న వికారాబాద్ పోలీసు స్టేషన్ కు బదిలీ అయ్యారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ... మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు. అసాంఘిక కార్యక్రమాలు, జూదం,అక్రమ మద్యం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. నేరాలను అదుపులో ఉంచడానికి,తన వంతు కృషి చేస్తానని,ఎవరైనా చట్టాన్ని అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం పోలీసు సిబ్బంది నూతన ఎస్ఐకి శుభాకాంక్షలు తెలిపారు.

## పరిగి ఎస్సైగా మోహన్ క్రిష్ణ...

### బాధ్యతలు స్వీకరించిన ఎస్సై...



**పరిగి. మేజర్ న్యూస్ (జూలై 20).**
పరిగి నూతన ఎస్సైగా బి. మోహన్ క్రిష్ణ ఆదివారం పదవి భాద్యతలు స్వీకరించారు. ఇటీవల జిల్లాలో ఎస్సైలు బదిలీలలో భాగంగ పరిగి లో విధులు నిర్వహిస్తున్న ఎస్సై సంతోష్ కుమార్ వికారాబాద్ వీ ఆర్ కు బదిలీ కాగా ప్రోహిబిషన్ ఎస్సై వెయిటింగ్ లిస్ట్‌లో ఉన్న మోహన్ క్రిష్ణ ను పరిగి పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ఓగా నియమించారు. ఆదివారం ఉదయం పదవి భాద్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్సై మోహన్ క్రిష్ణ మాట్లాడుతూ.. శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు.

## పెద్దేముల్ ఎస్ఐగా కడల వేణుకుమార్



పెద్దేముల్,మేజర్ న్యూస్ (జులై 20):
పెద్దేముల్ మండల నూతన ఎస్ఐగా కడల వేణుకుమార్ అదివారం పదవి బాద్యతలు చేపట్టారు.గతంలో పని చేసిన ప్రశాంత్ వర్ధన్ వికారాబాద్ జిల్లా కోడంగల్ పోలీస్ స్టేషన్‌కు బదిలి అయ్యారు.ప్రశాంత్ వర్ధన్ సుమారు 45 రోజుల క్రితమే పెద్దేముల్ ఎస్ఐ బాద్యతలు చేపట్టారు. అకస్మాత్తుగా ట్రాన్సవర్ కావడంతో మండల నాయకులు ఆచర్యానికి గురయ్యారు. సుమారు రెండు సంవత్సరాల పరిది కాలంలో సుమారు ముగ్గురు ఎస్ఐలు బదిలి కావడం విషేషమని అంటున్నారు.

## విద్యార్థులకు బ్యాగులు పుస్తకాలు పంపిణీ



**ఉప్పునుంతల మేజర్ న్యూస్ :** ఉప్పునుంతల మండలంలో మామిళ్ళపల్లి గ్రామంలో ఎంపీపీ ఎస్ గవర్నమెంట్ పాఠశాల విద్యార్థులకు మామిళ్ళపల్లి గ్రామానికి చెందిన శ్రీ దొంతినేని కేశవరావు జ్ఞాపకార్థం వారి మనవరాలు శ్వేత మరియు స్వాతి పాఠశాలలో చదివే విద్యార్థులకు బ్యాగులు, పెన్సిల్లు, ప్యాడ్లు,వాటర్ బాటిల్ మరియు స్కెచ్ లు, పెన్ను విద్యార్థులందరికీ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు సురేందర్రావు, పంచాయతీ సెక్రటరీ పవన్ స్కూల్ హెడ్మాస్టర్ ఆంజనేయులు టీచర్లు హనుమంతు నాయక్, శంకరు పాల్గొన్నారు.

## అడవి తల్లి మధుర అనుభవం....
## నల్లమలలో అద్భుతమైన ప్రకృతి యాత్ర...



**అచ్చంపేట. మేజర్ న్యూస్ :** అడవి అమ్మవంటిదని, ప్రకృతితో మమేకం కావడంవల్ల అద్భుతమైన రోగ నిరోధక ప్రయోజనాలు లభిస్తాయని అచ్చంపేట వాకర్స్ అసోసియేషన్ ఫౌండర్ చందునాయక్, డిప్యూటీ తాసిల్దార్, ప్రధాన కార్యదర్శి రమేష్ లు అన్నారు. అచ్చంపేట వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో మార్నింగ్ వాక్ లో భాగంగా అడవిలో మన్ననూర్ నుండి ఉమామహేశ్వరానికి నిర్వహించిన ట్రెక్కింగ్ ను ఫారెస్ట్ ఎడ్యుకేషన్ పబ్లిక్, టూరిజం అధికారి శ్వేత ప్రారంభించారు. ట్రెక్కింగ్ వెళ్లే క్రమంలో పాటించాల్సిన నిబంధనలను వివరించారు. అనంతరం చందునాయక్, రమేష్లు మాట్లాడుతూ అడవితో మమేకమై నడవడం ఒక ఆధ్యాత్మిక ప్రకృతి ప్రయాణంగా నిలిచిందని, మార్గమధ్యంలో పులి, చిరుతపులి అడుగులు, దారి వెంట అనేక పక్షులు కనిపించాయని అన్నారు. నడిచే క్రమంలో ప్రతి అడుగులో కొత్త ఉత్సాహం లభించిందని, ఇలాంటి నేచర్ యాత్రలు ప్రతి ఒక్కరిలో ప్రకృతి పట్ల ప్రేమను పెంపొందిస్తాయని అన్నారు.అటవీ శాఖ అధికారుల పర్యవేక్షణలో కొనసాగిన ఈ ట్రెక్కింగ్ యాత్ర జీవితంలో మరిచిపోలేని ఘట్టంగా నిలిచిందన్నారు. ప్రకృతిని ప్రేమించాలి, కాపాడాలి అనే స్పష్టమైన సందేశాన్ని ఈ యాత్ర తీసుకువచ్చిందని అన్నారు. రేంజర్ సుబ్బు, బీట్ ఆఫీసర్ ఆశ, చెంచు యువకులు ప్రశాంత్, ప్రభాస్, పరశురాం, ఆంజనేయులు గైడ్ గా పనిచేస్తూ పులుల అడుగులు, వన్య ప్రాణుల జీవనశైలి, వృక్ష సంపద, మొదలైన అంశాలపై అవగాహన కలిగించారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యం కోసం వాకింగ్, యోగ, ధ్యానంపై దృష్టి సారించాలని కోరారు. వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించడంతోపాటు అందరూ ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో రఘునందన్, హెచ్ఎం బిచ్చునాయక్, రిటైర్డ్ జిహెచ్ఎం నర్సోజి, రిటైర్డ్ జిల్లా మలేరియా అధికారి అశోక్ ప్రసాద్, నిరంజన్, రాములు, భాస్కర్, ఖదీర్, ఖాదర్, జమీర్, కాశిలింగం, ప్రమోద్, లక్ష్మీకాంత్, సాయిరాం, హరికృష్ణ, రమేష్, స్వామి, మాధవాచారి, పుల్లయ్య, నరసింహ, శివశంకర్, హరి, శ్రీకాంత్, లక్ష్మణ్, హన్మ, ఖదీర్, ప్రకాష్, మల్లేష్, సాదిక్, సత్యం, క్రాంతి పాల్గొన్నారు.

## శివాజీ యూత్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక



**బిజినేపల్లి మేజర్ న్యూస్ :** బిజినేపల్లి గ్రామ ఛత్రపతి శివాజీ యూత్ అసోసియేషన్ నూతన కమిటిని ఎన్నుకున్నట్లు నూతన అధ్యక్షుడు గంగనమోని హరీష్ ఆదివారం తెలిపారు. ఉపాధ్యక్షులుగా రాము, అభిషేక్ చారి, రాజు, నరేందర్, పరమేష్, ప్రధాన కార్యదర్శిగా చీర్డం తిరుపతయ్య, కోశాదికారి, కార్యదర్శులు, సలహాదారులు, సోషల్ మీడియా ఇన్చార్జీలను ఎన్నుకున్నట్లు తెలిపారు. శివాజీ మహరాజ్ ఆశయాలను ప్రేరణగా తీస లకొని గ్రామంలో రాజకీయాలకు అతీతంగా గ్రామాభివృద్ధికి యువశక్తిని సమాజహితం దిశగా పాటుపడుతామని అన్నారు.

# ప్రతి ఒక్కరు మొక్కలను నాటి బాధ్యతగా సంరక్షించాలి

## - ఎమ్మెల్యే డాక్టర్ కూచకుళ్ల రాజేష్ రెడ్డి





**బిజినేపల్లి మేజర్ న్యూస్:** ప్రతి ఒక్కరు మొక్కలను నాటి బాధ్యతగా సంరక్షించాలని నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచకుళ్ల రాజేష్ రెడ్డి అన్నారు. మండలంలోని వట్టెంలోని వేంకటేశ్వర స్వామి ఆలయ కొండపై ఆదివారం వనమహోత్సవంలో భాగంగా రాష్ట్ర బార్ కౌన్సిల్ చైర్మన్ అనంత నర్సింహ రెడ్డితో కలిసి మొక్కలు నాటి మాట్లాడారు. పచ్చని చెట్లే మానవ మనుగడకు కారణమని అన్నారు. చెట్లు లేకపోతే వర్షాలు కురవని, అన్నారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరం భాగస్వామ్యులం కావాలని అన్నారు. అనంతరం గుట్టపై ఉన్న వెంకన్న స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన ఆయనను ఆలయ వేద పండితులు పూలమాలలు వేసి వేద మంత్రోచ్చరణలతో ఆశీర్వదించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అమృత్ రెడ్డి, వెంకన్న స్వామి ఆలయ వ్యవస్థాపక దర్మకర్తలు సందడి ప్రతాప్ రెడ్డి, సందడి రామచంద్రా రెడ్డి, సందడి సురేందర్ రెడ్డి, సందడి దేవేందర్ రెడ్డి, నిత్య అన్నదాన సత్రం అధ్యక్షుడు వాస ఈశ్వరయ్య, హాకీం మురళి, బాస్కరాచారి, రాగి మధుసూదన్ రెడ్డి, భగవంత్ గౌడ్, రామకృష్ణ, కాంగ్రెస్ నాయకులు, నవోదయ విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలంగాణలో మూడు జిల్లాలకు ప్రత్యేక నిధులు మంజూరు చేయటం పట్ల హర్షం వ్యక్తం చేసిన

## - మాగనూరు కృష్ణ ఉమ్మడి మండల ప్రధాన కార్యదర్శి అశోక్ గౌడ్



**మాగనూరు మేజర్ న్యూస్ :** మూడోసారి దేశంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని ప్రధాన ఆలోచనతో ఉంది కాబట్టి అందులో భాగంగా 2021 22వ సంవత్సరంలో నిర్వహించిన దేశవ్యాప్త సర్వే ఆధారంగా వర్షపాతం అధికంగా ఉన్న జిల్లాలుగా దేశంలో 12 రాష్ట్రాలను ఎంపిక చేయడం జరిగింది అందులో మన తెలంగాణకు చెందిన మూడు జిల్లాలను ఎంపిక చేయటం చేత వెనుకబడిన రైతులకు మేలు చేసే విధంగా ఉంది కాబట్టి అందులో ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో వెనుకబడిన జిల్లాగా ఉన్న ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో మహబూబునగర్.ను నారాయణపేట, నాగర్ కర్నూల్ ను ఎంపిక చేయడం చాలా సంతోషకరమని తెలిపారు. వీటికి కరువు నివారణ నిమిత్తం 15వ ఆర్థిక సంఘం సూచన మేరకు జాతీయ నిర్వహణ విపత్తు నిధి కేంద్రం 100 కోట్లను కేటాయించడం శుభ పరిణామం ఏవైతే జిల్లాలో ఎంపిక చేయబడ్డాయో ఆ జిల్లాల్లో వ్యవసాయ ఉత్పత్తి బలవపాతం చేయడానికి మరియు పర్యావరణ మద్దతుగా అదేవిధంగా గ్రామీణ రైతు కుటుంబాల ఆదాయ భద్రతకు కేటాయించాలని నిర్ణయించడం జరిగింది అన్నారు.

# పోలీసులు ముమ్మరంగా వాహనాల తనిఖీలు



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రంలోని ఏ క్లాస్ పూర్, యద్గిరి ప్రధాన రహదారి, రోడ్డు వద్ద ఏ ఎస్సై ఆంజనేయులు ఆధ్వర్యంలో పోలీసులు ముమ్మరంగా వాహనాల తనిఖీలు నిర్వహించి, వాహనాలపై ఉన్న పాత బకాయిలు చెల్లించాలని, వాహనాలకు సరైన పత్రాలు లేని వారికి, మద్యం సేవించి వాహనాలు నడిపిన వారికి జరిమానాలు విధించి, వాహనదారులకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏ ఎస్సై ఆంజనేయులు మాట్లాడుతూ వాహనదారులు రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని తెలిపారు. ఒక నిమిషం ఆలస్యం ఒక జీవితం రక్షణ, నిబంధనలు పాటించండి ప్రాణాలను కాపాడుకోండి అనే నానుడితో వాహనదారులకు అవగాహన కల్పించారు. వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటించి తప్పకుండా హెల్మెట్ ధరించాలని, కారు నడిపే వారు సీట్ బెల్ట్ ధరించాలని సూచించారు.

# రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన అవుసలికుంట విద్యార్థి




**లింగాల, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని అవుసలికుంట గ్రామానికి చెందిన వంగూరు సాయికుమార్ జావెలింగ్ త్రో లో ప్రావీణ్యం కనపరుచుతూ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల సింగిల్ విండో మాజీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రంగినేని శ్రీనివాసరావు తోపాటు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం కల్వకుర్తి పట్టణంలో జరిగిన జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో జావెలింగ్ త్రో విభాగంలో రాణిస్తూ మొదటి బహుమతి కైవసం చేసుకుని రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. అవుసలికుంట గ్రామానికి చెందిన వంగూరు లక్ష్మీదేవి బాలస్వామి దంపతుల కుమారుడైన సాయికుమార్ సికింద్రాబాద్ అల్వాల్ లోని ప్రభుత్వ ఐటిఐ డిగ్రీ కళాశాలలో ఎలక్ట్రికల్ వెహికల్ కోర్స్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించి రాష్ట్రం తరపున ప్రాతినిధ్యం వహించనుండడం నల్లమల ప్రాంతానికే గర్వకారణమని రంగినేని శ్రీనివాసరావు అన్నారు. సాయి కుమార్ భవిష్యత్తులో కూడా మెరుగైన రీతిలో ప్రతిభ కనబరిచి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.


విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

వనపర్తి జిల్లా :
పాన్గల్, పెబ్బేరు, ఖిల్లఘణపురం, కొత్తకోట, వీపనగండ్ల, వనపర్తి క్రైమ్, ఆత్మకూర్, ఏదుల

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు
సంప్రదించాల్సిన నెంబరు
9948271112